క్లుప్తంగా

## బ్యాడ్మింటన్‌లో విద్యార్థి ప్రతిభ



అభిషేక్‌ను అభినందిస్తున్న జీవీరావు

రామచంద్రపురం: రాజమహేంద్రవరంలో కొత్తపల్లి సత్యనారాయణ మెమోరియల్ టూర్నమెంట్‌లో జరిగిన బ్యాడ్మింటన్ సెలక్షన్ కం టోర్నమెంట్‌లో తమ విద్యార్థి బి.అభిషేక్ ఉత్తమ ప్రతిభను కనబర్చి డబుల్స్‌లో విజేతగా నిలిచాడని మోడరన్ విద్యా సంస్థ అధినేత జీవీరావు సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ మేరకు కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జీవీరావు అభిషేక్‌ను అభినందించారు. మోడరన్ అకడమిక్ డైరెక్టర్లు ఏ రమాదేవి, ఆర్ ఉమాదేవి, మోడరన్ అధ్యాపకులు, విద్యార్థులు అభిషేక్‌ను అభినందించారు.

## సామాజిక చైతన్యంతో వ్యక్తిగత రక్షణ



వల్లూరులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీస్

కపిలేశ్వరపురం: సామాజిక అంశాలపై చైతన్యంతో వ్యవహరించడం ద్వారా చిన్నారులు, మహిళలు వ్యక్తిగత రక్షణ పొందవచ్చని మహిళా పోలీస్ గెద్దం ప్రమీల అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలపై సోమవారం వల్లూరు మదర్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు దిశ చట్టంపై అవగాహన కల్పించారు. దిశ చట్టంతో మహిళలకు రక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి వేణు పరామర్శ

మండపేట: పాలతోడు గ్రామంలో ఆదిమూలం వీర్రాజు(72) ఇటీవల మృతి చెందారు. ఆయన రామచంద్రపురం మండలం అన్నాయిపేట సర్పంచ్ పెమ్మిరెడ్డి దొరబాబుకు మావయ్య కావడంతో రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిల్లా శ్రీనివాస్, మెండు రాంబాబు, పిల్లా సూర్యనారాయణ, తోగరు బ్రహ్మాజీ, తోగరు బాబీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనం శ్లాబ్‌కు మరమ్మతులు



పనులు చేస్తున్న కూలీలు

కపిలేశ్వరపురం: నేలటూరు-1 ప్రభుత్వ పాఠశాల భవనం శ్లాబ్ మరమ్మతు పనులు జరుగుతున్నాయి. నాడు–నేడు పథకం రెండో విడతలో భాగంగా పాఠశాలకు రూ.16 లక్షలు మంజూరైంది. శ్లాబ్ మరమ్మతు, ఫ్లోరింగ్, విద్యుత్ తదితర మరమ్మతులను చేస్తున్నారు. ఈ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ భాగ్యరాజ్ ఆదేశాలపై గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ నిమ్మకాయల సత్యనారాయణ పర్యవేక్షించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణారెడ్డి తెలిపారు.

## 74 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు



అంగర పీహెచ్‌సీలో మాట్లాడుతున్న కన్యాకుమారి

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర, అద్దంకి వారిపాలెం, వాకతిప్ప పీహెచ్‌సీల్లో 74 మంది గర్భిణులకు సోమవారం వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. 26 మందిని హైరిస్క్‌గా గుర్తించి మెరుగైన పరీక్షలకు సిఫార్సు చేశారు. ఆయా పీహెచ్‌సీల వైద్యాధికారులు పీఎంఎస్‌ఎంఏ లక్ష్యకుమార్ పి.చంద్రమౌళి, కరుణేంద్రకుమారిల పర్యవేక్షణలో పరీక్షలు చేశారు. అంగర పీహెచ్‌సీలో సీనియర్ వైద్యురాలు కె.కన్యాకుమారి 27 మంది గర్భిణులను పరీక్షించి, 9 మందిని హైరిస్క్‌గా గుర్తించారు. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త రాగం రామచంద్రరావు గర్భిణులకు బిస్కెట్లు, ఆపిల్ జ్యూస్ డ్రింక్‌లను అందజేశారు. వాకతిప్ప పీహెచ్‌సీలో పి.చంద్రమౌళి 24 మందిని పరీక్షించగా ఇద్దరిని హైరిస్క్‌గాను, అద్దంకి వారిపాలెం పీహెచ్‌సీలో కరుణేంద్రకుమారి 23 మందిని గుర్తించగా 11 మందిని హైరిస్క్‌గా గుర్తించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో పి.సురేష్, కామేశ్వరరావు, ఎస్.నూకరాజు, వైద్య ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌పై ప్రజాపోరు

- ప్లాస్టిక్ వినియోగ నిషేధానికి ఏడాది పూర్తి
- నత్తనడకనున్న క్షేత్ర స్థాయి కార్యాచరణ
- కీలకంగా నిలిచిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు
- నిరంతర కార్యక్రమాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం



పేరుకున్న చెత్తలో ప్లాస్టిక్ వ్యర్థాలు

కపిలేశ్వరపురం: ప్లాస్టిక్ వినియోగం ఎక్కువైంది. మనిషి ఉదయాలు పరుగుల జీవన విధానంలో తనకు కావాల్సిన సరుకులను ఎప్పటికప్పుడు తెచ్చుకునే క్రమంలో ప్లాస్టిక్‌నే వినియోగిస్తున్నాడు. ఇదంతా మనకు సౌకర్యవంతమైనప్పటికీ పర్యావరణానికి సమస్య మారుతోంది. ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం 2022 జూలై నుంచి రాష్ట్రంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించింది. ఏడాది కాలంలో ప్రభుత్వం అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ప్రజల తక్షణ అవసరాలు, అవగాహన లేమి, అధికారుల అలసత్వం కారణంగా ప్లాస్టిక్ వినియోగం నేటికీ కొనసాగుతోంది.

**క్షేత్ర స్థాయిలో ప్లాస్టిక్ వినియోగమిలా**

మండపేట పట్టణంలో 30, రామచంద్రపురం పట్టణంలో 28 మొత్తం 58 వార్డులు, రామచంద్రపురం రూరల్‌లో 25, కాజులూరు, కె.గంగవరం మండలాల్లో 26 చొప్పున, రాయవరం, మండపేట రూరల్ మండలాల్లో 12 చొప్పున, కపిలేశ్వరపురం మండలంలో 19 గ్రామాలు మొత్తం 120 గ్రామాల్లో 2.15 లక్షల కుటుంబాలున్నాయి. రోజుకు సుమారు 23 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తలో కలుస్తున్నాయి. నెలకు 15 వేల మెట్రిక్ టన్నులు రెండు పట్టణాలోనూ తరచూ డంపింగ్ యార్డులు నిండిపోతుండడంతో సమస్య తీవ్రమవుతోంది.

**ప్లాస్టిక్ ప్రయాణమిలా...**

ఇతర రాష్ట్రాల నుంచి విజయవాడ మీదుగా క్షేత్ర స్థాయికి ప్లాస్టిక్ వస్తువులు వస్తున్నాయి. తయారీదారులు, మధ్యవర్తుల ద్వారా రామచంద్రపురం, మండపేట పట్టణాలకు చేరుకుంటున్నాయి. పట్టణ, గ్రామాల్లోని దుకాణదారుల ద్వారా వినియోగదారులకు చేరుతున్నాయి. తోపుడు బండ్లు, చిరు వ్యాపారులు, దుకాణదారుల ద్వారా క్యారీ బ్యాగులు యథేచ్ఛగా వాడుతున్నారు. వినియోగానంతరం అవి రహదారులు, కాలువలు, నదులు,

**మట్టి, స్టీల్‌ను వినియోగించాలి**



టీ, కాఫీలు తాగేందుకు ప్లాస్టిక్‌కు బదులు మట్టి, సిరామిక్, స్టీల్ కప్పులను వినియోగించాలి. షాపుల నుంచి సరుకులు తెచ్చుకునేందుకు స్టీల్ క్యానులు వాడాలి. బయటకు వెళ్లేటప్పుడు స్టీల్ వాటర్ బాటిల్ తీసుకెళ్లడం అలవాటు చేసుకోవాలి. కూరగాయలు, పండ్లు తెచ్చుకునేందుకు క్లాత్ బ్యాగులను వాడాలి. ఇలా చేయడం వల్ల ప్లాస్టిక్ వినియోగం తగ్గుతుంది.

– ఎం.రామకృష్ణారెడ్డి, ఎంపీడీఓ, కపిలేశ్వరపురం

**నిషేధిత వస్తువులు ఇవే...**

40 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న పాలిథీన్ సంచులు, ఇతర వస్తువుల రీసైక్లింగ్ చేసేందుకు వీలుపడదు. అవి భూమిలో వందేళ్లయినా కరుగక కాలుష్యకారకమవుతాయి. ఇయర్ బడ్స్, క్రీమ్, ప్లాస్టిక్ పుల్లలు, ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ట్రేలు, ప్లాస్టిక్ స్వీట్ బాక్సులు, బడ్స్, బెలూన్లు, క్యాండీ, ఫోర్కులు, చెంచాలు, కత్తులు, ఆహ్వాన పత్రాలు, సిగరెట్ ప్యాకెట్లు, 100 మైక్రాన్ల లోపు ఉండే పీవీసీ బ్యానర్లు, అలంకరణకు వాడే థర్మాకోల్ మొదలైనవి నిషేధ జాబితాలో ఉన్నాయి.

డ్రైనేజీకు చేరుతూ పారిశుధ్య ఆరోగ్య సమస్యలను సృష్టిస్తున్నాయి. అటు వ్యాపారులు, ఇటు వినియోగదారులిద్దరినీ కట్టడి చేసే దిశగా చర్యలు ప్రారంభించారు.

**ప్రభుత్వ కార్యాచరణ ఇలా...**

జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. జూలై 3న అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినం సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు పలు కార్యక్రమాలను చేపట్టాయి. గ్రామపంచాయతీల్లో చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి సేకరించడం ద్వారా కలుషితాన్ని నివారించగలుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వార్డు, గ్రామ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ఉపకరిస్తుంది. ప్లాస్టిక్ వినియోగం ఉన్న ప్రాంతాలను గుర్తించి సందేశాత్మక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా వస్త్రం, కాగితంతో తయారైన వస్తువుల వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. నిషేధిత ఉత్పత్తులు విక్రయించినా, వినియోగించినవారిపై రూ.500 నుంచి రూ.5000 వరకూ అపరాధ రుసుం విధిస్తున్నారు.

# 'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి



అముజూరులో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మంత్రి తనయుడు నరేన్



మండపేటలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న చైర్‌పర్సన్ దుర్గారాణి, పాపారాయుడు

కె.గంగవరం: గ్రామీణ ప్రాంత ప్రజలు జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు తనయుడు చెల్లుబోయిన నరేన్ అన్నారు. అముజూరులో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరేన్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. 11 రకాల ధ్రువపత్రాలు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా పొందొచ్చన్నారు. గతంలో ధ్రువపత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ఇంటికి వచ్చి మరీ అందజేస్తున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, వారి జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. అనంతరం లబ్ధిదారులకు పత్రాలను ఆయన అందజేశారు. జెడ్పీటీసీ ఓటుబలేని శ్రీవరలక్ష్మి, సర్పంచ్ నానాపురు కళ్యాణి, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు బత్తుల అప్పారావు, గ్రామ పెద్దలు నానాపురు శ్రీనివాస్, పెంకే రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలకు చేరువైన పాలన : చైర్‌పర్సన్ దుర్గారాణి**

మండపేట: వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. కొన్నిండ్లు నిరంజ జ్యోతి, కొవ్వాడ జేబి, ముఖ్య మేరీ స్వరూపరాణి, అమలదాను లక్ష్మి అధ్యక్షత సోమవారం పట్టణంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో చైర్‌పర్సన్ దుర్గారాణి, వైస్సార్ సీపీ రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకుడు కర్రి పాపారాయుడు పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

**పాపారాయుడుకు స్వాగతం**

రెండున్నర నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో ప్రాణాపాయం నుంచి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి తొలిసారిగా పార్టీ కార్యక్రమానికి విచ్చేసిన పాపారాయుడుకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక 25వ వార్డులో పార్టీ నేత ముత్యా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్థానికులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, జంగం కార్పొరేషన్ డైరెక్టర్ మీగడ శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ కొప్పిశెట్టి పద్మావతి, జేసీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, పార్టీ నాయకులు ముఖ్య దాలయ్య, యర్రగుంట అయ్యన్న, గెద్దాడ అన్నవరం, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

**ఏడిద సావరంలో**

మండలంలోని ఏడిద సావరంలో సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు కుడిపూడి భవాని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు, ఎంపీడీఓ వి రాజు, ఎంపీటీసీ సభ్యుడు బొల్లంగి రామారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పలివెల సుబ్బారెడ్డి, ఈఓ పుండమట్ల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరాలన్నదే లక్ష్యం**

కాజులూరు: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని జెడ్పీటీసీ వనం వెంకటసుబ్బారావు అన్నారు. సోమవారం గొల్లపాలెం గ్రామ సచివాలయం–1లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ వనం వెంకటసుబ్బారావు, మండల ప్రత్యేకాధికారి, జిల్లా మైనార్టీ సెల్ ఈడీ షేక్ ఇమ్మానుల్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రశాస్తమౌనిక అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గొల్లపాలెంలో కుల ధ్రువీకరణ పత్రాలు 235, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 236, ఆధార్ ఫోన్ అనుసంధానాలు 32, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ విభజన రెండు, వివాహ ధ్రువీకరణ పత్రం ఒకటి, పంటల సాగు హక్కు పత్రం ఒకటి మంజూరు చేసినట్టు తహసీల్దార్ సాయిసత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాడి ధనవేశ్వరీదేవి, ఎంపీటీసీ కొన్నుకూరి సత్యవర్థనం, ఈఓపీఆర్డీ ఐ.రాజేంద్ర, ఆర్డీఓ ఏగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి చెల్లుబోయిన వేణుగోపాలరావు, జహంగీర్, వీఆర్వోలు ఈశ్వరరావు, వరలక్ష్మి, ఏఎస్‌ఐ శిరీషా, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగర గ్రామంలో



అంగరలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ పుట్టపూడి

కపిలేశ్వరపురం: అంగర–1 సచివాలయ పరిధిలో సోమవారం సర్పంచ్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, అంగర సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు అల్లూరి శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో వివిధ శాఖలకు సంబంధించిన 2,316 సమస్యలను పరిష్కరించినట్టు తహసీల్దార్ కొమరం సూర్యారావు, ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి, ఎంఎల్‌ఓ జగన్, నవిలాయల ఉద్యోగులు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గంగుమళ్ల రాంబాబు, చేనేత సహకార సంఘం చైర్మన్ గుడిమెట్ల శివరామకృష్ణ, సచివాలయాల మండల కన్వీనర్ పాలింగి శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు రేలంగి శ్రీనివాస్, వనంపూడి శ్రీనివాస్, కార్యదర్శులు కామేశ్వరరావు, మహ్మద్ ఆలీ, వీఆర్వో పెద్దిరాజు, మణి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజలను పలకరించి.. సమస్యలు తెలుసుకుని

9వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్‌పర్సన్



స్థానికులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ దుర్గారాణి

మండపేట: వార్డు పర్యటనల్లో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి సోమవారం పట్టణంలోని 9వ వార్డులో పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, వార్డు ఇన్‌చార్జి గుర్జాపు శ్రీనివాస్ తదితరులతో కలిసి ఇంటింటికి వెళ్లి పారిశుధ్య నిర్వహణపై ప్రజలతో మాట్లాడారు. స్థానికులు చెప్పిన సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దుర్గారాణి మాట్లాడుతూ మెరుగైన పారిశుధ్య నిర్వహణ లక్ష్యంగా చేపట్టిన వార్డు పర్యటనలు విజయవంతంగా సాగుతున్నాయన్నారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆలీషా బాబా, కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ, అర్బన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, జేసీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, ఏఎంసీ డైరెక్టర్ షేక్ మస్తాన్, పార్టీ నాయకులు మోడి మురళీ, పెంకే గంగాధర్, తోట చిన్న, గంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కల్యాణ్ తీరుపై వలంటీర్ల ఆగ్రహం



పవన్‌కల్యాణ్‌పై గొల్లపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న వలంటీర్లు

రాయవరం: గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై వలంటీర్లు భగ్గుమన్నారు. మండలంలోని పసలపూడి, మాచవరం గ్రామాల పరిధిలో వలంటీర్లు సోమవారం పవన్‌కల్యాణ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సచివాలయాల నుంచి పంచాయతీ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. వలంటీర్లు మాట్లాడుతూ తాము ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందేందుకు వెళ్లి అందిస్తున్నామన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పింఛను అందించి ఎంతో సాయం చేస్తున్నామన్నారు. సేవలందించే మాపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పవన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం రాయవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వలంటీర్లకు మద్దతుగా పసలపూడి సర్పంచ్ కడిమి పద్మావతి, ఉప సర్పంచ్ పోతంశెట్టి సాయిరామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ టి.సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

కాజులూరు: వలంటీర్లపై పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ వలంటీర్లు ఆందోళనకు దిగారు. సోమవారం మండల గ్రామాల్లోని సచివాలయాల వద్ద, మండల పరిషత్, మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద ధర్నా చేశారు. అనంతరం ఆదికారులకు వినతిపత్రాలు సమర్పించారు. పవన్ కల్యాణ్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గొల్లపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వలంటీర్ సంఘం ప్రతినిధి నల్లమిల్లి భాగ్యదుర్గారెడ్డి మాట్లాడుతూ పవన్ తీరుపై రాజకీయ దురుద్దేశంతో వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే వలంటీర్లకు క్షమాపణ చెప్పాలన్నారు.

## క్షేత్ర సహాయకుల పనితీరు మెరుగుపడాలి

బిక్కవోలు: మండలంలోని ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల్లో పనితీరు మెరుగుపడాలని డ్వామా పీడీ రామ్ గోపాల్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 2022 ఏప్రిల్ ఒకటి నుంచి 2023 మార్చి 31 వరకూ జరిగిన 1,215 పనులు గానూ రూ.11,59,95,558 ఖర్చు అయిందన్నారు. వీటిలో ఉపాధి హామీ వేతనాలు రూ.8,41,96,53, సామాగ్రికి రూ.8,80,758 చెల్లించారు. పంచాయతీ రాజ్ డిపార్ట్ మెంట్ ఖర్చులు, వేతనాలకు రూ.43,807, సామాగ్రికి రూ.2,86,78,250, ఆర్ డబ్ల్యూఎస్ సామాగ్రికి రూ.20,19,920, వెటర్నరీ సామాగ్రి రూ.1,76,288 ఖర్చు అయినట్లు తెలిపారు. మండలంలోని నాటిని మొత్తం 650 పనిపోయాయని, అలాగే పనికి రాకపోయినా మస్టర్లు వేసినట్టు గుర్తించారన్నారు. ఇందులో రూ.14,500 రికవరీ, జరిమానా రూ.3వేలు విధించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జీవీ సూర్య, ఉపాధి హామీ ఏపీవో వెంకటేశ్వరరావు, కొమరపాలెం ఉపసర్పంచ్ కొవ్వూరి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎంలు పనిచేయక ప్రజల అవస్థలు

రామచంద్రపురం రూరల్: ఆర్థిక క్షేత్రం ద్రాక్షారామకు చుట్టు పక్కల సుమారు 50కి పైగా గ్రామాల ప్రజలు నిత్యం పలు పనులపై వస్తుంటారు. అందులోనూ సోమవారం ద్రాక్షారామలో వారపు సంతకావడంతో ప్రజల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో గ్రామంలో కాకినాడ రోడ్డులోని స్టేట్ బ్యాంక్, గీతా పోస్ట్ ఆఫీస్ సమీపంలోని యూనియన్ బ్యాంక్, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని కరూర్ వైశ్యా బ్యాంక్ ఏటీఎంలు పనిచేయక పోవడంతో ప్రజలు ఇక్కట్లకు గురయ్యారు. ఇప్పుడిప్పుడే ప్రజలు తమ వెంట నగదు తీసుకుని వెళ్లడం మానివేసి నగదు రహిత లావాదేవీలకు బాగా అలవాటుపడుతున్నారు. ద్రాక్షారామలో నాలుగు ఏటీఎంలు ఉన్నాయన్న ధైర్యంతో సంతకు, వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు ఏటీఎంలు పనిచేయక ఇబ్బంది పడ్డారు.

## నేడు గ్రామాల్లో 'జగనన్న సురక్ష'

రాయవరం: మండలంలోని రాయవరం-1, వెంటూరు-2 సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీఓ కొవ్వూరు నరేంద్రరెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. గ్రామ పంచాయతీల్లో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమై, సాయంత్రం ఐదు గంటలకు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో పౌరులకు అవసరమైన సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## రెచ్చిపోతున్న ఆకతాయిలు

రామచంద్రపురం: గుండెదిదరేలా సైలెన్సర్ సౌండ్లు.. వంద కిలోమీటర్ల వేగంతో మోటారు సైకిళ్ల నడుపుతూ ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. పెద్ద పెద్ద సౌండ్లు చేస్తూ అతి వేగంగా విద్యాలయాలు తిరుగుతున్నారు. దీంతో రోడ్లపై ప్రయాణించే వారు బెంబేలెత్తిపోతున్నారు. పట్టణంలోని లారీ యూనియన్ కార్యాలయం నుంచి బీవీఎం కళాశాల, బైపాస్ రోడ్డు జంక్షన్ వరకు జీబీటాల ఆకతాయిలు ఆగడాలు ఎక్కువయ్యాయి. ఉదయం కళాశాల ప్రారంభించిన సమయంలోను, సాయంత్రం కళాశాల నుంచి విద్యార్థులు బయటకు వస్తున్న తరుణంలో ఆకతాయిలు చేస్తున్న అల్లరి వల్ల సుమారుగా కిలోమీటరు పరిధిలో ప్రధాన రహదారిలో వెళ్లాలంటేనే భయంగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. మోటారుసైకిళ్లకు కంపెనీ నుంచి వచ్చిన సైలెన్సర్లను తీసేసి, పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేవి అమర్చుకుంటూ, బైకులు తీసిన ఇష్టమొచ్చినట్టు తిరుగుతున్నారు. దీంతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. పోలీసులు తక్షణం స్పందించి మోటారు సైకిళ్ల సీజ్‌కు అడ్డుకట్ట వేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## స్పందనకు ఏడు అర్జీలు



స్పందనలో అర్జీలను పరిశీలిస్తున్న ఆర్డీఓ సింధూ

రామచంద్రపురం: ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఏడు అర్జీలు అందాయి. ఆర్డీవో సింధూసుబ్రహ్మణ్యం అర్జీదారుల నుంచి అర్జీలను తీసుకున్నారు. ఆక్రమణలు తొలగించాలని మూడు, విద్యుత్ శాఖకు ఒకటి, సర్వేరాళ్లు దొంగిలించాలని తొలగించారని ఒకటి, సీనియర్ సిటిజన్ యాక్టుకు సంబంధించి ఒక అర్జీ, హౌసింగ్ మంజూరులో చేయాలని ఒకటి వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ అధికారులు తెలిపారు.

## 13 నుంచి శివానందలహరి శిక్షణ

మండపేట: భారత ఋషిపీఠం ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ నుంచి పట్టణంలోని బురుగుల చెరువు వద్ద ఉన్న సీతారామక్షేత్రంలో సౌందర్యలహరి, శివానందలహరి పారాయణ శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ మల్లిపూడి గణేశ్వరరావు తెలిపారు. ప్రముఖ వ్యాఖ్యాత, రిటైర్డ్ టీచర్ జీఎస్ భగవాన్ హజార్ హిందూ సంస్కృతి, సాంప్రదాయాలు, పురాణాలు, ఇతిహాసాలు, దైవ స్తోత్రాలు, స్తోత్రాలు గురించి వివరించడంతో పాటు జీవన విలువలపై అవగాహన కల్పిస్తారన్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ శిక్షణ తరగతులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని గణేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

## ప్రచార కార్యదర్శిగా బాపూజీ



మద్దాల బాపూజీ

రామచంద్రపురం: ఏపీ వీఆర్వో, రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పట్టణానికి చెందిన వీఆర్వో మద్దాల బాపూజీ ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన అసోసియేషన్ మహాసభలో తనను ప్రచార కార్యదర్శిగా ఎన్నుకున్నట్టు సోమవారం ఆయన మీడియాకు తెలిపారు. వీఆర్వోలు, రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని బాపూజీ తెలిపారు.

## వరకట్న వేధింపులపై కేసు

రాయవరం: మాచవరం గ్రామానికి చెందిన ఏటీటీ లక్ష్మీపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్టు రాయవరం ఎస్సై పీవీఎస్‌ఎస్ సురేష్ సోమవారం విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఏటీటీ లక్ష్మీతో స్వరూపరాణికి 2015లో క్రితం వివాహమైంది. వీరికి అమ్మాయి, అబ్బాయి సంతానం ఉన్నప్పటికీ మద్యం తాగి వచ్చి శారీరకంగా, మానసికంగా హింసించడమే కాకుండా, అదనపు కట్నం కావాలంటూ లక్ష్మణ్ వేధింపులకు పాల్పడుతున్నట్టుగా భార్య స్వరూపరాణి ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సురేష్ తెలిపారు.

## నేత్రదానం



బిక్కిన కల్యాణి

మండపేట: నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు పట్టణానికి చెందిన బిక్కిన కల్యాణి(71). మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి వదిన ఆయన (సోదరుని భార్య) కల్యాణి ఆదివారం రాత్రి కన్ను మూశారు. మరణానంతరం తన కళ్లను దానం చేయాలన్న ఆమె కోరిక మేరకు భర్త బాలకృష్ణ చౌదరి, కుమారుడు వారు ఆమె కళ్ల నుంచి కార్నియాను సేకరించారు. మూడేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కల్యాణ మనుమడు బిక్కిన శ్రీకాంత్ బ్రెయిన్‌డెడ్‌కు గురి కాగా కుటుంబ సభ్యులు అతని హైదరాబాద్ తీసుకువెళ్లి అవయవ దానం చేయడం ద్వారా ఏడుగురు జీవితాల్లో వెలుగులు నింపి ఆదర్శంగా నిలిచారు. కల్యాణి భర్త వెంకట్రావు రిటైర్డ్ ఉద్యోగి కాగా పెద్ద కుమారుడు చక్రవర్తి రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా, చిన్న కుమారుడు తాతబ్బాయి చౌదరి పట్టణంలో ప్రముఖ షుగర్ వ్యాధి వైద్య నిపుణులుగా సేవలందిస్తున్నారు. ఆమెకు వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజబాబు సమీప బంధువు. కల్యాణి మృతదేహానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, వైఎస్సార్ సీపీ జగ్గంపేట, రంపచోడవరం నియోజకవర్గాల పరిశీలకులు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, కర్రి పాపారాయుడు, పీఏసీఎస్ చైర్మన్ నేత కోన సత్యనారాయణ తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.